పత్రికాప్రకటన కాకినాడ, 23.1.2019

ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించి జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన, చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఈఆర్ఓలను ఆదేశించారు.

బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గోపాల కృష్ణ ద్వివేది జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల నిర్వహణ, ఈవియం ఫస్ట్‌లెవెల్ చెకింగ్‌లో పాటించవలసిన నియమాలు, జాగ్రత్తలు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓల ఖాళీల భర్తీ, దోషరహితమైన స్వచ్ఛ ఓటరు జాబితాల రూపకల్పన తదితర అంశాలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను అన్ని జిల్లాల్లో విస్తృతంగా నిర్వహించి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటరు నమోదు, ఓటింగ్ ప్రక్రియ, ఓటింగ్ యంత్రాల వినియోగంపై ప్రజలలో అవగాహన పెంపొందించాలని సూచించారు. అలాగే ఓటర్ల సమాచారం, సందేహ నివృత్తి కోసం ఎన్నికల కమీషన్ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెం. 1950 గురించి అందరికీ తెలియజేయాలని కోరారు. జిల్లాల్లో ప్రస్తుతం చేపట్టిన ఈవియంల ఫస్ట్ లెవెల్ చెక్ కార్యక్రమాలను ఎన్నికల కమీషన్ నిర్థేశాల ప్రకారం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లతో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాల్లో ఖాళీగా ఉన్న ఈఆర్ఓ, ఎఈఆర్ఓ పోస్టులను ఫిబ్రవరి మొదటి వారంలోపు భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. జీరో ఎర్రర్ ఓటరు జాబితాల లక్ష్యంగా, జాబితాల్లో దొర్లిన పొరపాట్లపై నిశిత పరిశీలన నిర్వహించాలని ఆదేశించారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా పాల్గొంటూ సిఈఓ సూచించిన అంశాలపై జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం ఆయన సమావేశంలో హాజరైన ఈఆర్ఓలకు స్వచ్ఛ ఓటరు జాబితాల రూపకల్పనపై ఆదేశాలు జారీ చేశారు. బిఎల్ఓలు, సూపరవైజర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి, ఓటరు జాబితాలపై మరొక విడత పరిశీలన క్షుణ్ణంగా నిర్వహించాలని ఆదేశించారు. ఏవైనా పొరపాట్లు దొర్లినట్లు గర్తిస్తే గురువారం సాయంత్రంలోపు తన దృష్టికి సమర్పించాలని, జాబితాల్లో సుమోటో సవరణలేవు చేపట్టవద్దని ఆదేశించారు. అనంతరం ఆయన ఈఆర్ఓలతో కలిసి అంబేత్కర్ భవన్‌లో నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటిడిఏ పిఓ నిషాంత్‌కుమార్, సబ్ కలెక్టర్లు సాయికాంత వర్మ, డా.వి.వినోద్‌కుమార్, రాజమండ్రి మున్సిపల్ కమీషనర్ సుమీత్ కుమార్ గాంధీ, జాయింట్ కలెక్టర్-2 సిహెచ్. సత్తిబాబు, డిఆర్ఓ ఎస్‌విఎస్ఎన్ సుబ్బలక్ష్మి, ఈఆర్ఓలు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)